జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 22-8-2025 పేజీలు : 9

# సంచితో పాటు సన్న బియ్యం

పెద్దపల్లి : రేషన్ షాపుల ద్వారా సరుకులను తీసుక వెళ్లేందుకు ప్రభుత్వం వచ్చే నెల నుంచి పర్యావరణహితమైన సం చులను సరఫరా చేయనున్నది. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు, పాత కార్డుల్లో చేర్పులు, మార్పుల్లో భాగంగా అదనంగా చేర్చిన కుటుంబ సభ్యులకు కూడా వచ్చే నెల నుంచి బియ్యం అందించనున్నారు. ఈ మేరకు సెప్టెంబర్ మాసానికి గాను ప్రభుత్వం జిల్లాలో గల రేషన్ వినియోగదా రులకు 4,403 టన్నుల సన్న బియ్యాన్ని కేటాయించింది. రాష్ట్రంలో ఇస్తున్న సన్నబియ్యం గురించి, ప్రభుత్వం హామీ ఇచ్చిన అభయ హస్తం పేరిట ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు రేషన్ కార్డులు కలిగిన వినియోగదారులకు సంచులను పం పిణీ చేయాలని నిర్ణయించారు. ఈ సంచులను 15 కిలోల వరకు సరుకులు పట్టే విధంగా తయారు చేశారు. ఈ సంచులపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు, ఇందిరాగాంధీ ఫొటోతో గల అభయహస్తం పేరిట ఆరు గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి, గృహలక్ష్మి, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా పేరిట గల లోగోను ముద్రించారు. అలాగే 'అందరికి సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం' అనే నినాదం ప్రగతి పథం... సకలజన హితం... మన ప్రజా ప్రభుత్వం అనే ట్యాగ్ లైన్‌తో సంచులను ముద్రించారు. రేషన్ షాపులకు వచ్చి పీఓఎస్ మిషన్లపై వేలి ముద్రలు వేసిన తర్వాత బియ్యంతోపాటు సంచులను కూడా అందజేయనున్నారు.




# కార్యకర్తలను గెలిపించే బాధ్యత మాది..

- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్
- వచ్చే ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి
- కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు
- త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ
- బీజేపి,బిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయి.

మిగతా 3లో...


- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అద్దంకి దయాకర్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి




# ధర్మారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి

- 24 గంటలు ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది
- బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలి
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

మిగతా 4లో...

## నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి సాగునీరు అందించాలి

### -మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):**
ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల ద్వారా నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేస్తే ప్రాజెక్టు పరిధిలోని 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శంకర్ రవి శంకర్ అన్నారు. లక్షలాది క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్నా, నీటిని ఒడిసి పట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా, నీటిని ఎందుకు విడుదల చేస్తలేరో చెప్పాలని సుంకే ప్రశ్నించారు. రెండు పంపులు ఆన్ చేస్తే రిజర్వాయర్ మూడు, నాలుగు రోజుల్లోనే నింపుకోవచ్చుని, ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా నారాయణపూర్ రిజర్వాయర్ ఈ ప్రాజెక్టుకు కీలకంగా ఉందని అన్నారు. దీని ద్వారా నియోజకవర్గంలోని గంగాధర, చొప్పదండి, రామడుగు, జగిత్యాల జిల్లా పరిధిలోని కొడిమ్యాల, మల్యాల, మేడిపల్లి, కథలాపూర్, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ, బోయినపల్లి, తదితర మండలాల పరిధిలో వేలాది ఎకరాలకు నీళ్లు అందియవచ్చుని అన్నారు. అదేవిధంగా కాలువల ద్వారా చెరువులు, చెక్ డాం, కుంటలు నింపుకొని వందలాది ఎకరాలకు నీళ్లు ఇవ్వవచ్చుని పేర్కొన్నారు. యూరియా కోసం నియోజకవర్గంలో రైతులు అనేక ఇక్కట్లు పడుతుంటే పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రవిశంకర్ ప్రశ్నించారు. నారాయణపూర్ రిజర్వాయర్ నింపి రైతులకు నీళ్లు అందించకపోతే రైతుల పక్షాన ఉద్యమిస్తామని ఈ సందర్భంగా రవిశంకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

### తహసిల్దార్ జగదీశ్వరరావు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 21:**
విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి విద్యార్థుల క్రీడా పోటీలను ఆయన గురువారం రోజున ప్రారంభించారు మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను డివిజన్ స్థాయికి పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యార్థులు గెలుపు ఓటమిలను సమానంగా చూడాలని అన్నారు క్రీడల వల్ల శరీర ద్రాడూత్యం తో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో ద్వాదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బండి కుమారస్వామి ప్రశాంత్ మనిమాల దుర్గాప్రసాద్ నజీమ్ నరేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వట్టిమల్ల కు చెందిన విద్యార్థిని ఎంపిక

**కొనరావుపేట: ఆగస్టు.21(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం



వట్టిమల్ల గ్రామానికి చెందిన ఎస్ ఏ టి జి అకాడమీ విద్యార్థి లకావత్ ఆరాధ్య అత్యంత ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికైంది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈనెల 18 19 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 ఇయర్స్ వాలీబాల్ పోటీలలో ప్రతిభ చూపింది దీంతో జాతీయ స్థాయి క్రీడలు మహారాష్ట్రలోని పూణేలో ఈనెల 25న జరిగే క్రీడల్లో పాల్గొనున్నట్లు తెలిపారు ఈ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ జెడ్పీటిసి చెన్నమనేని శ్రీ కుమార్ డి వై ఎస్ ఓ రాందాస్ అకాడమీ కోచ్ లు అభినందించారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

### గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

### అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 21:**
గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను, సందేహాలు, తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి. మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ ను వాడాలని సూచించారు.అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి. మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదు అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి.భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు .పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి.ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా యూరియాను అందించడంలో విఫలమైన మంత్రులు

### యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న పట్టించుకోరా...?

### రైతులకు సరిపడా యూరియాను అందివ్వకుంటే రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తాం..

### బీఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్..



**చిగురుమామిడి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**
మండలంలో యూరియా దొరకక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని,చిగురుమామిడి మండలంలో ఎక్కువగా వరి,పత్తి, మొక్కజొన్న పంటలు లక్ష ఎకరాల వరకు ఖరీఫ్ సీజన్లో సాగు చేయడం జరుగుతుందని, దీంతో యూరియా లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచమట రవీందర్ గౌడ్ తెలిపారు.ఈ పంటలకు 15వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుందని,జిల్లా వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికలను రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వంకు సకాలంలో ఇవ్వ వలసి ఉండగా కానీ ఇక్కడ ఇద్దరి మంత్రుల సొంత నియోజకవర్గంలు అయినాకేంద్రమంత్రి బండి సంజయ్,రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ యూరియా అందించడంలో విఫలం అవడం వల్లే నేడు ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ సహకార పరపతి సంఘం ముందు రైతులు,మహిళా రైతులు 5గంటలకే చేరుకుని లైన్ లో చెప్పులు పెట్టి 24గంటలు ఉన్న ఒక బస్తా దొరికే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత 50సంవత్సరాల నుండి యూరియాకు ఇచ్చే సబ్సిడీ 2500రూపాయలు కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవడానికి నానో యూరియా,డిఏపి లను వాడాలంటూ రైతులకు ఎరువులు అందించడంలో జాప్యం చేస్తున్నారని రవీందర్ మండిపడ్డారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో తిరగడమే తప్ప ఎరువులను సరైన కాలంలో అందించడంలో విఫలమైందన్నారు.ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో రైతులకు న్యాయం జరిగే వరకూ బీఎస్పీ పార్టీ కొట్లాడుతుందని పార్టీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలియజేశారు.రాబోయే ఎన్నికలలో ఈ దొంగ నాటకాలు ఆడుతున్న పార్టీలకు రైతులు సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,ఎలగందుల శంకర్,మొగిలిపాక శ్రీనివాస్,చిగురుమామిడి బిఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు ఎలగందుల శ్రవణ్ కుమార్,రైతులు గడ్డం కొండల్ రెడ్డి,చిట్యాల మోహన్,మేకల బొందయ్య, బొట్ల పోచయ్య, వంశీ రెడ్డి, మిరుదొడ్డి పోచయ్య, పొన్నం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను గెలిపించే బాధ్యత మాది.. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

- వచ్చే ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి
- కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు
- త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ
- బీజేపి,బిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయి.
- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అద్దంకి దయాకర్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి






**రాజన్న సిరిసిల్ల ఆగష్టు 21 ( ప్రజాజ్యోతి):** రానున్న ఎన్నికల్లో కార్యకర్తలను సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా గెలిపించే బాధ్యత తమదేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అద్దంకి దయాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ ప్రసంగాన్ని వీక్షించారు.రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణ దేవా రావు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అద్దంకి దయాకర్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నమని తెలిపారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.యూరియా పై కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి కావాలనే బతనం చేస్తున్నారని 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీస సోయి లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.. యూరియా సరఫరా కేంద్రం పరిధిలోకి వస్తుందని కానీ కేటీఆర్ బిజెపి పై ఎలాంటి ఆరోపణలు చేయకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బధనం చేస్తున్నారని నిన్న మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపికే సపోర్ట్ చేస్తా అన్న చెందాన మాట్లాడారని తెలిపారు.అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయ చైతన్యానికి ప్రతీక అని అన్నారు.. పిసిసి పదవుల కోసం తీసుకున్న అప్లికేషన్లలో రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 1700 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు.. రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కళ్ళలో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే ప్రతి ఎన్నికల్లో వారికి గెలుపులో మేము భాగస్వామ్యం అయితామని అన్నారు.మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.. రాబోయే రోజుల్లో పార్టీ పదవుల్లో మహిళలకు కూడా పెద్ద పీట వేస్తామని అన్నారు..కొత్త పాత అని తేడా లేకుండా అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు.బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో చోరీ చేశాయని అన్నారు. దానికి నిదర్శనమే 2018 ఎన్నికల్లో మేము ఓడిపోవడానికి కారణమని ప్రస్తుతం గత ఎన్నికల సుప్రీంకోర్టులో కేసు ఇంకా నడుస్తుందని అన్నారు.. షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ఎన్నికలను మోడీ అనుమతితో కేసిఆర్ ఒక సంవత్సరం ముందుగానే జరిపి వోట్ చోరీని టెస్టు చేశారని అన్నారు.బిజెపి ప్రభుత్వంలో ప్రతిపక్షాలు ఎక్కడ బలంగా ఉన్నాయో అక్కడ ఓట్ల చోరీ చేస్తూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని అన్నారు.. మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి లొట్ట పోయినట్లుగా సీట్లతో ఇతరుల సపోర్ట్ తో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని, కేంద్రంలో చంద్రబాబు నితీష్ కుమార్ తోక జాడిస్తే తమ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలని అన్నారు.. కేటీఆర్ కోట్ల చోరీపై మాట్లాడకుండా యూరియా కొరతపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన బిజెపి ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచిందని 36 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన టిఆర్ఎస్ పార్టీ 0 సీట్లకే ఎలా పరిమితమైందని ప్రశ్నించారు.పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కేసీఆర్ హరీష్ రావు కవిత ముఖ్యమంత్రి పీఠం కోసం తమలో తమ కొట్టుకుంటున్నారని నేనేమి తక్కువ అన్నట్లు నాలుగో సింహం సంతోష్ రావు కూడా పోటీ పడుతున్నారని అన్నారు..తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తొలగించిన నాడే తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పేగు బంధం తెగిపోయిందని రాష్ట్రంలో ఏం చేయలేని కెసిఆర్ బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవాలని చూశారని అన్నారు.రానున్న 10 సంవత్సరాలే కాకుండా మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని పేర్కొన్నారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం ఇద్దరికీ గాయాలు

**తంగళ్ళపల్లి ఆగస్టు 21: ( ప్రజా జ్యోతి):** ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి గురువారం తెలిపిన వివరాలు ప్రకారం.తంగళ్లపల్లి మండలంమండేపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి నాగరాజు బుధవారం రాత్రి కేసీఆర్ నగర్ నుండి బద్దెనపల్లికి నడుచుకుంటూ వెళుతున్నాడు. ఇదే సమయంలో వెనకాల నుండి వచ్చిన ప్యాసింజర్ ఆటో డ్రైవర్ నెల్లుట్ల శ్రీనివాస్ తన ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా



నడిపి వెనకాల నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మండేపల్లి గ్రామానికి చెందిన నాగరాజు కిందపడగా, కుడి చేతికి గాయం కావడంతో పాటు ఆటోలో ఉన్న కేసీఆర్ నగర్ కు చెందిన ప్రయాణికుడు వల్లకాటి నారాయణ కూడా కిందపడి ముఖానికి గాయాలయ్యాయి. ఇద్దరిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నారు. ఆటోడ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

# క్యాన్సర్ తో పోరాడుతూ లంబాడిపల్లెలో యువకుడు మృతి

**ప్రైవేట్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్న శివరాజు రెడ్డి..**

**గ్రామంలో విషాదం..**

**చిగురుమామిడి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**కరీంనగర్ జిల్లా



చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామానికి చెందిన కాటం శివరాజు రెడ్డి(29) అనే యువకుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గురువారం ఉదయం తుది శ్వాస విడిచాడు.మృతుడు శివరాజు రెడ్డి కరీంనగర్ లోని ఓ ప్రైవేటు బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా దాదాపు 5సంవత్సరాలుగా పనిచేస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.చాలా ఆరోగ్యంగా ఉన్న రాజు రెడ్డి నెల రోజుల క్రితం అస్వస్థతకు గురి కావడంతో ఆసుపత్రిలో చూయించగా క్యాన్సర్ గడ్డలు ఉన్నట్లు వైద్యులు తెలిపారని పేర్కొన్నారు.ఆపరేషన్ చేసి మూడు కిలోల కణతిని తొలగించినప్పటికీ బ్రతకలేదని వైద్యులు నిర్ధారించినట్లు చెప్పారు.క్యాన్సర్ తో నెలరోజులపాటు నాన ఇబ్బందులు పడుతూ మృతి చెందినట్లు వివరించారు. మృతుడు శివరాజు రెడ్డికి వివాహం కాలేదని,మృతుడికి తల్లిదండ్రులు సంజీవ్ రెడ్డి,సోదరుడు తిరుపతి రెడ్డి లు ఉన్నారు.శివరాజు రెడ్డి మృతి చాలా బాధాకరమని,యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షులు కాటం సంపత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి పలువురు ఓదార్చారు.

# సైకిళ్ల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):**కేంద్ర హెూం శాఖ సహాయ



మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రకటించిన 20 వేల సైకిళ్లలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి, నారాయణపూర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు.బండలింగంపల్లిలో 34, నారాయణపూర్‌లో 19 సైకిళ్లను బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ“విద్యార్థులు ఈ సైకిళ్లను సద్వినియోగం చేసుకుని పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి. బండి సంజయ్ ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలి” అని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.కృష్ణా హరి, బండలింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సామల తిరుపతి, నారాయణపూర్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.అలాగే బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్, నంది నరేష్, సీనియర్ నాయకులు కమ్మరి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలగౌడ్, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ, మండల కార్యదర్శి లహరి, జిల్లా కార్యదర్శి దుంపేన స్రవంతి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మానుక కుమార్, బొమ్మాడి స్వామి, వంగల రాజు, శీతల సాగర్, దుమాల దేవయ్య, మారవేణి రంజిత్ కుమార్, చందు, సింగర వేణి కృష్ణ, గంట చరణ్ గౌడ్, హరికృష్ణ, శ్రీకాంత్, రమేష్, కొండయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథం కు గోలి రమణయ్య 50,000 వేలు విరాళం అందజేత

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గోలి రమణయ్య వైకుంట



రథం కొనుగోలుకు 50 వేల రూపాయలను వైకుంఠ రథం ట్రస్టుకు గురువారం రోజున అందజేశారు పొన్నమనేని దేవేందర్రావు నక్కల గిరి కే కనకయ్య లు 10 వేల రూపాయలు మీర్జం పేట్ గ్రామానికి చెందిన గూడెం సాంబశివరెడ్డి 5000 రూపాయలు అందజేశారు వీరిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జనవేన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిలతో పాటు ట్రస్టు నిర్వాహకులు గ్రామస్తులు అభినందించారు.

## యువతకి స్ఫూర్తిగా నిలుస్తున్న బిజెపినేత గొట్టిముక్కుల

**-ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు..**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఆగస్టు21:** పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రజాధారణ పొందారని ఆయన అభిమానులు, బిజెపి కార్యకర్తలు పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు రేండ్ల వేణు, లింగంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, జీఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో 12యేళ్ళుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. బిజెపి పార్టీ ఇచ్చే ఆందోళన, నిర్మాణాత్మక కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతూ, నూతన కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనేకమంది యువకులను పార్టీలో చేరేవిధంగా ఆయన కృషి చేస్తున్నరని వివరించారు. భవిశ్యత్తులో అనేక ఉన్నత పదవులను అధిరోహించి దేశంకోసం ధర్మంకోసం పనిచేసే శక్తిని ప్రసాదించాలని కోరారు. రక్తదానంలో 30మంది కార్యకర్తలు రక్తాన్ని దానం చేశారు, అదేవిధంగా జెండాకూడలిలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో నాయకులు బాల్త ప్రశాంత్, గజ్జెల శ్రీనివాస్, భానుప్రకాష్, వేణుగోపాల్, కోతుల సంజీవ్, సొన్నాయిటెంకం రాజ్, అఖిల్, బన్నీ, వంశీ, తిరుపతి, చింటూ, ప్రశాంత్, వేణు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను పెట్టించిన ఎంపీటీసీల పోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 21:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామంలో ట్రాక్టర్ యజమానుల సహకారంతో ఎస్సై జి వెంకటేష్ ఆదేశాలతో మూడు సీసీ కెమెరాలను గురువారం రోజున అమర్చారు సీసీ కెమెరాలను తెప్పించి నా ట్రాక్టర్ యజమానులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## 33వ డివిజన్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఉట్టికొట్టే వేడుకను ప్రారంభించిన బిజెపి నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని 33వ డివిజన్ లో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు పాల్గొన్నారు. ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని అయ్యప్ప గుడి వద్ద నిర్వహించిన ఉట్టి కొట్టే వేడుకలను.. శ్రీ కృష్ణుడి చిత్రపటం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రంగునీళ్లు చల్లుతూ యువకులను ఉత్సాహపరిచారు. విజేతలకు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు మరియు కాలనీవాసులు బాలు, నరేందర్, లట్టు, జితేందర్, మల్లేశం, అరికిల్ల రాజు, దాసరి రమేష్, సంధ్యారాణి, సురేందర్, శ్రీనివాస్, విజయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి

- 24 గంటలు ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది
- బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలి
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా






**పెద్ద పల్లి జిల్లాప్రతినిధి ,(ప్రజా జ్యోతి):** పోలీసులు ప్రజల భద్రత, రక్షణ, బాధితులకు న్యాయం చేయడానికి 24 గంటలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ అధికారులు పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలనీ పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ధర్మారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ, గ్రామ పంచాయతీ, రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ధర్మారం పోలీస్ స్టేషన్ ముఖ్యమైనది. ఈ ప్రాంత అభివృద్ధి కూడా జరుగుతుంది. కావున ఈ ప్రాంతంలో ఏ విధమైన నేరాలు జరుగుతున్నాయి ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవాలి అని ఎస్ఐ కి ఆదేశాలు సూచనలు చేయడం జరిగింది. గతంలో ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేవు అదేవిధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి. ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి. ఎవరి వైపు న్యాయం ఉంటుందో పోలీసు వారి వైపు ఉండాలి అన్నారు. ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు తెలియజేయు ఏమనగా ఏదైనా బాధ ఇబ్బంది ఉన్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ కి రావాలని 24 గంటలు పోలీసులప్పుడు అందుబాటులో ఉంటుందని బాధితులకు న్యాయం చేయడానికి పోలీస్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధర్మారం పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ఘన సన్మానం




**సుల్తానాబాద్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** బుధవారం కరీంనగర్ లోని వసుధ కన్వెన్షన్ లో నిర్వహించిన లయన్స్ జిల్లా 320 జి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, కార్యదర్శి ఎరబెల్లి సుధీర్ రావు, కోశాధికారి తమ్మనవేని సతీష్ లను లయన్స్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు, పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రామకృష్ణ మూర్తి, లయన్స్ ఇండియా కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు లతో కలిసి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ తో పాటు ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా సమాజంలో అవసరార్థులకు అనేక వినూత్నమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, జిల్లాతో పాటు రీజియన్ లో ఉత్తమ సేవా క్లబ్బుగా గుర్తింపు పొంది, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో 320జి జిల్లా మొదటి ఉప గవర్నర్ మోర భద్రేశం, రెండవ ఉప గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్, జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, ధీకొండ భూమేష్, అనగాయ వినయ్, పిట్టల ప్రభాకర్, ఆసంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు వినాయక నవరాత్రి ఉత్సవాలు**

**ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి**

**నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమర్జనం ఏర్పాట్లు తదితర అంశాలపై, అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్**

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు-21:( ప్రజా జ్యోతి ):** గణేష్ ఉత్సవాల ను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ టెంపుల్ గెస్ట్ హౌస్ సమావేశం మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమర్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బీ గితే లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, వీటికి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఏడాది పోలీస్ శాఖ ద్వారా సుమారు 300, రిజిస్ట్రేషన్ చేసుకుని, 100 రేజిస్ట్రేషన్ లేకుండా మొత్తం 400 విగ్రహాలు నిమర్జనం చేసినట్లు, ఈ సారి విగ్రహాలు మరింత పెరగ వచ్చునని తెలిపారు. నిమజ్జన సమయంలో ఇబ్బందులు రాకుండా అవసరమైన పెద్ద క్రేన్లు ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ గుడి చెరువులో నిమర్జనం భక్తి భావంతో బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అదనపు ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. నిమర్జనం కు గణేష్ వాహనాలు వచ్చే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల, నిమజ్జనం సందర్భంగా సందర్భంగా డీజే, క్రాకర్స్ కు అనుమతి ఇవ్వవద్దని అన్నారు. నిమర్జనం వద్ద లైటింగ్ త్రాగునీటి సరఫరా, బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు.నిమర్జన పాయింట్ వద్ద అవసరమైన మేర గజ ఈత గాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, నిమర్జనాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గణేష్ మండపాలలోని విగ్రహాలకు జి.పి.ఎస్,జియో ట్యాగింగ్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు.గణేష్ నిమర్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమర్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమర్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గణేష్ నిమర్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపు, సాంస్కృతిక కార్యక్రమాలు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని



అన్నారు.నిమర్జనం జరిగే రోజు లిక్కర్ షాప్, బెల్టు షాపులు మూసి వేయాలని అన్నారు. వినాయక నిమర్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గణేష్ విగ్రహానికి టోకెన్ అందించి, నిమర్జన సమయంలో వాటి మూవ్మెంట్ మానిటరింగ్ చేయాలని అన్నారు. నిమర్జన పాయింట్ల వద్ద ఉన్న చెత్త, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ నిమర్జనం సందర్భంగా ప్రతి గణపతి విగ్రహం మండపం నుంచి నిమర్జన పాయింట్ కు తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమర్జనం సందర్భంగా ఎక్కడా కూడా వైన్స్ అమ్మడానికి వీలు లేదని, బెల్ట్ షాపుల పట్ల కూడా ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వినాయక నిమర్జనం సజావుగా జరిగేలా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. పెద్ద విగ్రహాల తరలింపు రూట్ లను ముందుగా పరిశీలించి, అక్కడ ఎటువంటి కేబుల్ వైర్ ఇంటర్నెట్ వైర్స్ విద్యుత్ తీగలు అడ్డు రాకుండా చర్యలు చేపట్టాలని ఎస్పి సంబంధిత అధికారులకు సూచించారు.నిమర్జనం పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కంట్రోల్ నుండి నిరంతర మానిటరింగ్ ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు పాటించాలని, నిమర్జనం త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.అనంతరం ఫీల్డ్ విజిట్ చేసే నిమర్జన పాయింట్లను పరిశీలించారు.అనంతరం క్షేత్రస్థాయిలో గుడి చెరువు పరిసరాలను పరిశీలించి అధికారులకు ఏర్పాట్ల పై తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఆలయ ఈవో రాధాబాయి జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బి, సెస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దకల్వలోని ప్రభుత్వ బీసి వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 21:** బీసి హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్ద కల్వలోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహర పదార్ధాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా



కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలి

**ప్రమాదంలో ప్రజాస్వామ్యం**

**అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిన మోడీ ప్రభుత్వం**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు**

**గోదావరిఖని , ఆగస్టు 21(ప్రజా జ్యోతి) :**



ఓట్ల గల్లంతు విషయంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కట్ట రమ డిమాండ్ చేశారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల వారు మాట్లాడారు.దేశంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా వైఫల్యం చెందిందని,బీహార్ లో 60 లక్షల ఓట్లను తీసివేసి బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికలు జరిగేలా పార్టీ జేబు సంస్థలా మార్చుకుందని విమర్శించారు.ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పకుండా దాటవేత,బెదిరింపుధోరణితో ఎన్నికల కమిషన్ పాల్పడుతుందనిఆక్షేపించారు.మోడీ ప్రభుత్వం దేశంలోని అన్ని స్వతంత్ర సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కేంద్రం వ్యవహరిస్తున్న తీరుతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వాపోయారు.ప్రశ్నించే గొంతులను సైతం లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని.ఈ ఐక్య నేపథ్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగానికి 12 నుంచి 15 లక్షల యూరియా అవసరం ఉండగా కేంద్రం ఇప్పటివరకు కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించడం సరికాదన్నారు.వెంటనే తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను కేంద్రం కేటాయించి సరఫరా చేయాలని,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నంది రామయ్య,ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,జిల్లా నాయకులు తోకల రమేష్,జాడి దేవరాజ్,జిందం రాంప్రసాద్,గుమ్మడి వెంకన్న,పెండ్యాల రమేష్,ఆడేపు శంకర్,గొల్లపల్లి చంద్రయ్య,ఈసంపెల్లి రాజేందర్,పురంశెట్టి బాబు, పుల్లూరినాగభూషణం,గూడూరి వైకుంఠం,పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

**- స్మశాన వాటిక ను శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది**

**- శుద్ధిచేసి వదిలేస్తారా... అభివృద్ధి చేస్తారా... వేచి చూడాల్సిందే.**





ప్రజాజ్యోతి
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 20-8-2025 పేజీలు : 10

**అభివృద్ధికి అమడ దూరంలో**

**హుజూరాబాద్**

**హుజూరాబాద్, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :** ప్రజా జ్యోతి దినపత్రికలో "నాడు ఆదర్శం... నేడు అధ్వానం"! అనే శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ స్మశాన వాటికలో పేరుకొని పోయి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. స్మశాన వాటికలో చెత్తాచెదారిని తొలగించి చేతులు దులుపుకుంటారో లేదా శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను మరమ్మత్తులు చేసి అభివృద్ధి పరుస్తారు వేచి చూడాల్సిందే. గతంలో ఈ స్మశాన వాటిక ఒక ఉద్యానవనంల తలపించేది అలాగే ఎప్పటికప్పుడు స్మశాన వాటిక లోని చెత్తాచెదారాన్ని తొలగించడం పాటు నైట్ వాచ్ మెన్ ను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. కొంతమంది దుండగులు స్మశానవాటికలోని నిర్మాణాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# తెలంగాణ సమాజంపై మార్వాడీల కత్తి

**-ఓయు జెఏసి బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు..**




**హుజురాబాద్, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :**
తెలంగాణ సమాజం పై మార్వాడీలు కత్తి పెట్టారని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్వాడి వ్యాపారాలు చేసే వ్యాపారాల వల్ల విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటున్నదని మండిపడ్డారు. మార్వాడీలు విశ్వకర్మల వృత్తిని కబళిస్తున్నారని దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. మార్వాడీలు అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యతలేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత వ్యాపారుల వ్యాపారాలు క్షీణించడానికి కారకులవుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాంతం మన వ్యాపారం అనే నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జెఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, వేము నూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, నందా చారి, బిక్షపతి ,పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్ కుమార్, నాంపల్లి మహేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు 21:**
భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో



పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవిది చెరగని ముద్ర

**- మరిన్ని సినిమాలు తీసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి**

**-రాబోయే రోజుల్లో మరింత మంచి పేరు వస్తుంది-చిరంజీవి నాకు అత్యంత ఆప్తుడు**

**-ఆయనతో ప్రత్యేక అనుబంధం ఉంది**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

**-వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న మెగా అభిమానుల ర్యాలీని ప్రారంభించిన వెలిచాల**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి)ః**
సుదీర్ఘ కాలం పాటు వెండితెరపై విలక్షణమైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవి చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మెగాస్టార్ చిరంజీవి మరిన్ని మంచి సినిమాలు తీస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. మెగాస్టార్ కు మరింత మంచి పేరు వస్తుందని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాదులో జరిగే వేడుకలకు కరీంనగర్ జిల్లా నుంచి చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్ ఆధ్వర్యంలో 400 మంది మెగా అభిమానులు తరలి వెళ్లారు. హైదరాబాద్ తరలి వెళ్లే వాహనాల ర్యాలీని కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలో దేవక్కపల్లిలో వెలిచాల రాజేందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ తనకు చిరంజీవి అంటే ప్రత్యేక అభిమానం అని పేర్కొన్నారు. ఆయనతో ప్రత్యేక ఆత్మీయత అనుబంధం ఉందన్నారు. మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు అని, గతంలో తమ ఇంట్లో కరీంనగర్లో ఐదు రోజులపాటు ఉన్నారని గుర్తు చేశారు. చిరంజీవితో అనుబంధం ఉండడం అదృష్టం అన్నారు. చిరంజీవి విలక్షణమైన నటనతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం




సంపాదించు కున్నారని తెలిపారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని మెగా అభిమానులు.. చిరంజీవి యువత ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. యువత చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో వందలాది మంది చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు తరలి వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వేల్పుల వెంకటేష్ ను రాజేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి రాష్ట్ర యువత అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, ఆకుల నరసన్న, ఆకుల ఉదయ్ బట్టు వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు**

**భూ సమస్యల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 21:**
భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారంఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.వాటిలో 1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్ 2. భూ విస్తీర్ణ సవరణ 3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్ 4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణలి%శ్రీ% 5. పెండింగ్ మ్యూటేషన్ 6. పెండింగ్ సక్సేషన్ 7. నాలా 8. కోర్ట్ కేసు పిపిబి మరియు 9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బంజారాలకు అన్ని హక్కులు కల్పిస్తాం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**
బంజారాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని హక్కులు కల్పిస్తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బంజారాలు కీలక పాత్ర పోషించారని, కానీ గత ప్రభుత్వాల కాలంలో వారి హక్కులను కాలరాసారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 9.8 కోట్ల బంజారాలు ఉన్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన రక్షణతో పాటు అన్ని హక్కులు కల్పిస్తుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయని అభినందించారు.తర్వాత గిరిజన సోదరులకు కాశాయం తలపాగలు కట్టడం, మొలకల బుట్టల ఊరేగింపు, తీర్థప్రసాదాల పంపిణీతో కార్యక్రమం ముగిసింది. చివరగా గిద్ద చెరువులో మొలకల బుట్టలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్యతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజనులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 'బండి' సంకల్పంపేద విద్యార్థులకు వరం

- విద్యార్థులకు అందిన మోదీ కానుక సైకిళ్లు - విద్యార్థులకు తగ్గిన ప్రయాణ భారం

- టాప్ ర్యాంకులే బండికి రిటర్న్ గిఫ్ట్

- జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి





**మల్యాల, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):**
మల్యాల మండలంలోనీ తాటి పెల్లి, బల్వంతపూర్ గ్రామాలలో మోడీ కానుక గా కేంద్ర మంత్రి బండి సంజయ్ అందజేస్తున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఒక విద్యార్థికి అందించిన కానుక వల్ల ఆ విద్యార్థి కళ్ళలో ఆనందాన్ని చూసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి చదువుకునే విద్యార్థులకు మోడీ కానుకగా నామకరణం చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేయాలనుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే తాటి పెల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు గురువారం సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి జిల్లా విద్యాధికారి రాము పాల్గొని విద్యార్థులకు సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా గంగిడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో ఈ సైకిల్ ను కొనుగోలు చేసే పెద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదావు 20వేల సైకిలను కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థిని విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు రవాణా భారం లేకుండా రెండు మూడు కిలోమీటర్ల నుంచి నడిచి వచ్చే విద్యార్థులకు సమయానికి పాఠశాల చేరే విధంగా వారిపై ఆర్థిక భారం పడకుండా వారి తల్లిదండ్రుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య, మండల విద్యాధికారి జయసింహ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, పిల్లి రాజశేఖర్, బొట్ల ప్రసాద్, రాచర్ల రాములు, బొబ్బిలి వెంకట్ యాదవ్, సంఘని రవి, కోను శ్రీనివాస్, హరీష్, హర్షవర్ధన్, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# "బాల భరోసా" సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి):**
బాల భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరాలున్న వారిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం జరిగింది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు గల సుమారు 42 వేల మంది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే సరిగ్గా చేయకపోతే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలని అన్నారు. భవిత కేంద్రాల్లోని ఐఆర్పీలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపివోలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్



**కొడిమ్యాల,ఆగస్టు 21,(ప్రజాజ్యోతి):**
మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ముగిసింది.ఈ మేరకు గురువారం మేధా సర్వో ప్రైవేట్ లిమిటెడ్ వారు కళాశాలను సందర్శించి రాత పరీక్ష నిర్వహించారు.ఇందులో 73 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని,ఫలితాలను త్వరలో ప్రకటిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాధరాజు,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్లేస్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లలిత సహస్ర పారాయణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్- రాధిక దంపతులు



**జగిత్యాల,ఆగస్టు21,(ప్రజాజ్యోతి) :**
జగిత్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన నాయకులు ప్రశాంత్ రావు జోష్ల స్వగృహం లో లలిత సహస్ర పారాయణంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా సంజయ్ కుమార్ రాధిక. వీరితో పాటు తాజా మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, చందా పృధ్విధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మదీనా మజీద్ ప్రారంభం

**తంగళ్ళపల్లి ఆగస్టు 21: ( ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా 35 లక్షలతో నిర్మించిన మదీనా మజీద్ ను పతే అలీ ఇరానీ ప్రారంభించారు. ఈ మదీనా మజీద్ కు 35 లక్షలు సహాయం అందించి కట్టించినందుకు పతే అలీ ఇరానీ లకు కమిటీ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ రమణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గజభింకర్ రాజన్న, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పడిగేల రాజు,మాజీ ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ హైదర్ బాబా గౌశోద్దిన్ సలీం ముస్తఫా, సిరిసిల్ల అధ్యక్షులు సమీ ఇమామ్ అనీఫ్ ఖలీద్ మౌలానా ,తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎకరుణాకర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్

జగిత్యాల, ఆగస్ట్ 21,ప్రజాజ్యోతి:జగిత్యాల పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా వాతావరణంలో జరుపు కోవాలని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు 2025 ఆగస్ట్ 22 శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించే సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.



# నూతన కమిటీ ఎన్నిక



కొడిమ్యాల,ఆగస్ట్ 21,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ముదిరాజ్ మొదటి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బల్ల చిన్న అంజయ్య,ప్రచార కార్యదర్శిగా చొక్కాల అంజయ్య,కార్యవర్గ సభ్యులుగా చొక్కాల రాజేశం,చొక్కాల రాయమల్లు,బైరి సూరి,చొక్కాల నాగార్జున ఎన్నికయ్యారు.

# మత్తు పదార్థాలతో విద్యార్థులు జీవితం నాశనం చేసుకోవద్దు

### కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వేణు

కొడిమ్యాల,ఆగస్ట్ 21,(ప్రజాజ్యోతి):మత్తు పదార్థాలతో విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వేణు నాచించారు. హెల్ప్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.మత్తు రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ డా.తిరుపతి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఆకుల మల్లికార్జున్

కోరుట్ల ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధి:వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ""రణం""" వార్త దినపత్రిక ఎడిటర్ ""ఆకుల మల్లికార్జున్ """"ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రానా ప్రతాప్ రజ్జు భయ్యా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు తాడూరి కరుణాకర్ కు ప్రమోద్ కుమార్ లకు,తోటి పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ ల సమస్యలపై గళమెత్తుతానని గ్రామీణ మండల స్థాయి పాత్రికేయుల ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చడంలో ముందు నిలుస్తానని ఆయన అన్నారు.



# జీవితాన్ని అంగీకరించడం భయం లేకుండా సంతోషాన్ని పొందే మార్గం

### -అనంతుల భూమయ్యసామాజిక కార్యకర్త



గొల్లపల్లి, ఆగస్టు 21, 2025 (ప్రజా జ్యోతి): మన జీవితం అనేది నిరంతరం మారుతూ, విభిన్న అనుభవాలతో నిండిన ఒక ధారలాగా ఉంటుంది అని సామాజిక కార్యకర్త అనంతుల భూమయ్య మాట్లాడుతూ ప్రతి రోజూ కొత్త సవాళ్లు, కొత్త ఆనందాలు, కొన్నిసార్లు కొత్త బాధలు మన జీవితంలో ప్రవేశిస్తాయి. కొన్ని సందర్భాల్లో జీవితం మనకు అనుకూలంగా ఉంటుంది, కొన్ని సందర్భాల్లో మన అంచనాలకు విరుద్ధంగా ఉంటుంది. అలాంటి సందర్భాల్లో మనం ఎలా స్పందిస్తామనే అంశం మన చేతిలో ఉంటుంది ఈ తత్వాన్ని అతి స్పష్టంగా చెప్పారు."జీవితం ఎలా ఉంటే దాన్ని అలాగే స్వీకరించాలి. ఉన్నవాటిని వద్దనుకోకూడదు. లేనివాటిని కావాలనుకోకూడదు. జీవితం మారుతూ ఉంటుంది. మరిదీ జీవితం మారుతున్నంత వరకు మనమూ మారాలి. జీవితంలో భయం, సంతోషం ఉంటాయి. నాకు సంతోషమే కావాలి. భయమెద్దు అనుకుంటే సంతోషం మాయమవుతుంది. భయాన్ని మనం ఆమోదిస్తే, అంగీకరిస్తే భయం అదృశ్యమవుతుంది."ఈ మాటల్లోని తాత్పర్యం ఏమిటంటే, జీవితం అనేది ప్రతికూలతలను, అనుకోని పరిణామాలను, సంతోషాన్నీ, బాధాన్నీ కలుపుకుని ఉంటుంది. మనం ఒకవేళ జీవితాన్ని నిరసిస్తే, అది మన మానసిక శాంతిని దూరం చేస్తుంది. భయాన్ని ఇబ్బంది గా భావించడం, దానిని తప్పించుకోవాలని ప్రయత్నించడం మనలో ఒత్తిడిని, కలతను పెంచుతుంది. కానీ భయాన్ని అంగీకరించి, దానిని జీవన విధానంగా చూడగలగడం ద్వారా మనలో దానిని ఎదుర్కోవడానికి ధైర్యం, శాంతి వస్తుంది.ప్రతి రోజూ ఎదురయ్యే పరిస్థితులు:వృత్తిలో ఎదురయ్యే సవాళ్లు:ఉద్యోగ సమస్యలు, ప్రాజెక్ట్ విఫలమవ్వడం, ఉద్యోగంలో అనిశ్చిత పరిస్థితులు %-% వీటిని భయంతో ఎదుర్కోవడం మన మానసిక శాంతిని దెబ్బతీస్తుంది. చాలా మంది ఉద్యోగులు ఒక చిన్న తప్పు, ఫలితాలు ఎదురుచూస్తూ నిరంతరం ఆందోళనలో ఉంటారు. కానీ భయాన్ని అంగీకరించి, పరిణామాలను సానుకూలంగా చూడటం ద్వారా సమస్యలను పరిష్కరించగలమని అనుభవాలు చూపిస్తాయి. ఉదాహరణకు, ఒక ఉద్యోగి ప్రాజెక్ట్ విఫలమవ్వడాన్ని ఎదుర్కోవాలి. భయంతో మునిగితే, అతని ధైర్యం తగ్గుతుంది. కానీ దాన్ని అంగీకరించి, తప్పుల నుండి నేర్చుకుంటే, భయాన్ని అధిగమించి తదుపరి ప్రయత్నం విజయవంతం అవుతుంది.ఆరోగ్య సమస్యలు:న ఆరోగ్యం అనేది జీవితం యొక్క అత్యంత విలువైన భాగం. అనారోగ్యం, వైద్య పరీక్షల ఫలితాల ఆందోళన %-% భయంతో మునిగితే, శరీరం, మనసు బాధపడతాయి. చాలామంది భయాన్ని తట్టుకోలేక, అనవసరంగా ఆందోళనలో మునిగి, ఆరోగ్యం మరింత క్షీణత చెందుతుందని పరిశీలనలు చూపిస్తున్నాయి. భయాన్ని అంగీకరించడం ద్వారా, సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడం, సరైన వైద్య చర్యలను అనుసరించడం వల్ల ఆ భయం అదృశ్యమవుతుంది. దీన్ని అనేక వ్యక్తిగత ఉదాహరణలలో చూడవచ్చు %-% వ్యాధి భయంతో ప్రతికూల భావనలు పెరిగే వాడికి, ధైర్యంగా పరిస్థితిని అంగీకరించిన తర్వాత, ఆరోగ్యంపై గట్టి ప్రభావం చూపుతుంది.ఆర్థిక సవాళ్లు:పెద్ద ఆర్థిక బాధ్యతలు, అప్పులు, అనిశ్చిత ఆదాయాలు మనకు భయాన్ని, ఆందోళనను కలిగిస్తాయి. ఆర్థిక సమస్యల్లో భయపడటం మన నిర్ణయాలను తారుమారు చేస్తుంది. అయితే పరిస్థితులను అంగీకరించి, సమర్థవంతమైన వ్యూహాలను ఏర్పాటు చేస్తే, భయం తగ్గుతుంది, సంతోషం పెరుగుతుంది. వ్యక్తిగతంగా, ఒక రైతు పొలంలో చెరుకు పంట నష్టం ఎదుర్కోవడం %-% భయంతో బాధపడటం వల్ల ఉత్పత్తి మరింత తగ్గుతుంది. కానీ పరిస్థితిని అంగీకరించి, వచ్చే సీజన్ కోసం సజాగ్రత చర్యలు చేపడితే, భయం అదృశ్యమవుతుంది, పునరుత్పత్తి సంతోషం ఇస్తుంది.భయం మరియు మానసిక పరిణామాలు:భయాన్ని అంగీకరించడం ద్వారా మనలో క్రమశిక్షణ, ధైర్యం, సమస్యలను ఎదుర్కోవడానికి శక్తి ఏర్పడుతుంది. భయాన్ని తిరస్కరించడం వలన కలిగే ఒత్తిడి, కలతలు మనలో సమస్యలను సృష్టిస్తాయి. కానీ భయాన్ని అంగీకరించడం వలన మన ఆత్మ, మనసు, శరీరం స్థిరంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఒకవేళ మనం ప్రతి సమస్యను భయంతో ఎదుర్కుంటే, మనలో మానసిక, శారీరక సమస్యలు పెరుగుతాయి. భయాన్ని అంగీకరించడం ద్వారా, మనం స్థిరమైన, సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుంటాం.జీవితంలోని సంతోషం:సంతోషం అనేది మన జీవితంలోని అత్యంత కీలక అంశం. అది మనం పరిస్థితులను ఎలా చూస్తామో, ఎలా అంగీకరిస్తామో మీద ఆధారపడి ఉంటుంది. భయాన్ని తప్పించుకోవడం, దానిని తిరస్కరించడం వల్ల సంతోషం మాయం అవుతుంది. భయాన్ని అంగీకరించడం ద్వారా మాత్రమే మనం నిజమైన ఆనందాన్ని, సంతృప్తిని పొందగలము. ఈ విధంగా జీవించడం ద్వారా, మన జీవితంలో ప్రతి రోజూ కొత్త ఆశ, ధైర్యం, శాంతి కలుగుతుంది.ఒక విద్యార్థి పరీక్షల ముందే భయపడటం %-% భయాన్ని అంగీకరించి, శ్రద్ధగా చదవడం ప్రారంభిస్తే, ఫలితాలు మెరుగవుతాయి.కుటుంబంలో సమస్యలు ఎదురైనప్పుడు, భయాన్ని అంగీకరించడం ద్వారా పరిష్కారం కోసం చర్చలు, సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడం సులభం అవుతుంది.సామాజిక లేదా వృత్తిపరమైన సమస్యల్లో, భయాన్ని తిరస్కరించడం వల్ల అవరోధాలు పెరుగుతాయిబీ భయాన్ని అంగీకరించడం ద్వారా అవి దాటవచ్చు.జీవితాన్ని అంగీకరించడం, భయాన్ని మనసులోకి వదిలివేయడం, ప్రతి దినాన్ని ఆనందంగా, ధైర్యంగా, ధ్యానంగా జీవించడమనే నిజమైన అదృష్టం. ఎవరూ మనకు సంతోషాన్ని ఇవ్వలేరు, కానీ మనం మనకే అది ఇవ్వగలము. జీవితం మారుతూ ఉంటుంది, మనం కూడా దానితో మారాలి. భయం అంగీకరించబడినప్పుడు, సంతోషం, ధైర్యం, శాంతి మనకై లభిస్తుంది.అనంతుల భూమయ్య, సామాజిక కార్యకర్త, ఆర్య వైశ్య మహా సంఘం, గొల్లపల్లి

# మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమీక్షా సమావేశం



జగిత్యాలటౌన్, ఆగస్ట్21, ప్రజాజ్యోతి: జగిత్యాల పట్టణ మున్సిపల్ అధికారులతో 2025 ఆగస్ట్ 21 శుక్రవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి జగిత్యాల పట్టణానికి మంజూరు చేసిన 50 కోట్లు మరియు జగిత్యాల లో విలీనం చేసిన ప్రాంతాలకు కేటాయించిన 20 కోట్ల ప్రతిపాదనలపై చర్చించి సూచనలు చేశారు జగిత్యాల పట్టణంలో ముఖ్యమైన డ్రైనేజీలు గంజ్ నాల, ధర్మపురి రోడ్డు అన్నపూర్ణ నుండి సుమంగళి గార్డెన్స్, చింతకుంట డ్రైనేజీలు నిర్మాణం పట్టణంలో ప్రతి పార్కులో,టి ఆర్ నగర్ హౌసింగ్ బోర్డు చింతకుంట నూకపల్లి పార్కులలో క్రీడా స్థలాల ఏర్పాటు, స్థలాన్ని బట్టి ఓపెన్ జిమ్ లు, వాలీబాల్ బాస్కెట్బాల్, టెన్నికాయిట్, కోర్టు ల ఏర్పాటు ఎక్కడైతే ప్రజలు చాలా సంవత్సరాలు గా ఉంటున్నారు ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కు ప్రాధాన్యం ఇవ్వాలి అని తెలిపారు.ప్రజలకు అత్యవసరమైన పనుల ఎంపిక పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులు,ప్రతి పైసా సక్రమ వినియోగానికి అధికారులు కృషి చేయాలిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డి ఈ లు వరుణ్,ఆనంద్,ఏ ఈ లు శరన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ "యాంత్రీకరణకు" దరఖాస్తు చేసుకోండి

**-వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక**

**రామడుగు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.వ్యవసాయ యాంత్రీకరణ %వాహీూవీ%-2025 లో భాగంగా రామడుగు మండలానికి 190 -బ్యాటరీ లేక మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 30, పవర్ స్ప్రేయర్లు10, రోటవేటర్లు 02 -సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్లర్లు13 -(డిస్క్ హేరోకల్టివేటర్ కేజ్ వీల్స్ %వీదీ% ప్లవ్ రోటో పడ్లర్ లలో ఏదైనా ఒకటి)01 -బండ్ ఫార్మర్(నాన్ %ఉూ%) 01 -పవర్ విడర్ 02 -బ్రష్ కట్టర్లు02 -పవర్ టిల్లర్లు 02 -స్ట్రా బెలర్లు మంజూరు చేశారు.చిన్న సన్న కారు రైతులకి,మహిళా రైతులకి, ఎస్సీ ఎస్టీ రైతులకు 50% సబ్సిడీ చొప్పున,ఇతర రైతులకి 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం రైతులు అప్లికేషన్ ఫారం,ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్,2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,ట్రాక్టర్ ఆర్సి,మండల తాసిల్దార్ చే జారీ చేయబడిన చిన్న సన్న కారు రైతు సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందని ఆసక్తిగల రైతులు పైన పేర్కొన్న జిరాక్స్ లు దరఖాస్తు ఫారంతో జత చేసి మండల వ్యవసాయ శాఖ అధికార కార్యాలయంలో సెప్టెంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.




# కార్మిక సమస్యల పరిష్కారానికి ఆర్జీ-3 యాజమాన్యం భరోసా

**రామగిరి, ఆగస్ట్ 21 (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని సింగరేణి యాజమాన్యం భరోసా ఇచ్చింది. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గురువారం జరిగిన ఏరియా స్థాయి సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసి) ప్రతినిధులతో యాజమాన్యం నిర్మాణాత్మక చర్చలు జరిపింది. ఈ సమావేశంలో ఏరియా జి.ఎం. నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ జి.ఎం. కొలిపాక నాగేశ్వరరావు, యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రరెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు. యూనియన్ ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. వాటిలో అడ్రియాల లాంగ్ వాల్ గని నుండి పోచమ్మ ఆలయం వరకు రహదారి నిర్మాణం, త్రాగునీటి సదుపాయం, క్యాంటీన్ మరమ్మతులు, మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, కమ్యూనిటీ హాల్ సదుపాయాల మెరుగుదల, క్రీడా ప్రాంగణం వద్ద నీటి సమస్య పరిష్కారం, యోగా కేంద్రం శుభ్రత, ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, డిస్పెన్సరీలో మహిళలకు మరుగుదొడ్లు, ఫిజియోథెరపీ పరికరాలు, కోల్ కారిడార్ రోడ్డు విస్తరణ, సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం, హౌస్ బిల్డింగ్ లోన్ రీయింబర్స్‌మెంట్, కొత్త పార్క్ ఏర్పాటు వంటి అంశాలు ముఖ్యంగా చర్చకు వచ్చాయి. జి.ఎం. నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఏరియా పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకి ఆదేశాలు ఇస్తామని, కార్పొరేట్ కార్యాలయ పరిధిలోని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, పరిపూర్ణ చారి, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, కె.జనార్ధన్, ప్రవీణ్ వి.ఫాంటింగ్, విభాగాధిపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# యూరియా ఎవరి పరిధిలో ఉంటుందో కేటీఆర్ కి తెలియదా... ప్రభుత్వ వి ప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలసి గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా కొరత పైన కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు యూరియా ఎవరి పరిధిలో ఉంటుంధో కేటీఆర్ కు తెలియదా అంటూ వ్యాంగస్త్రాలు విడిచారు యూరియా సరఫరా చేయాల్సింది కేంద్రం అన్న విషయం పదేళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా తెలియదా అంటూ ప్రశ్నలు పరంపర కొనసాగించాడు రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది 2.69 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఉందన్నారు.దీని పైన కేంద్రాన్ని నిలదీయడానికి కేటీఆర్ నోరు రావడం లేదని విమర్శించాడు యూరియా పైన ప్రధాని మోదీని,బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని అన్నారు కేంద్రం తెలంగాణ పైన కక్ష సాధింపు చర్యలకు దిగుతుంటే బీఆర్ఎస్ సంతోషపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను రెచ్చగొట్టడమే ఆయనకు పనిగా మారిందని ఇకనైన ఇకంటివి మానుకోవాలని తెలిపారు తెలంగాణ కు తగినంత యూరియాను కేటాయించాలని కేసీఆర్ ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు కేటిఆర్ ఇప్పటి వరకు కేంద్రం పైన నోరు విప్పలేదని విమర్శించారు మా సీఎం రేవంత్ రెడ్డి గత నెల రోజుల నుంచి కేంద్రాన్ని యూరియా కేటాయింపుల పైన అడుగుతున్నారని అలాగే మా వ్యవసాయ శాఖ మంత్రి దాదాపు అరడజను లేఖలు రాశారని స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి వచ్చారని అయినప్పటికీ కేంద్రంలో చలనం లేదన్నారు మా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు లో యూరియా కోసం ఆందోళన చేశారని అన్నారు ప్రియాంక గాంధీ స్వయంగా వచ్చి మా ఎంపీల ఆందోళనలో పాల్గొన్నారని ఆయన తెలిపారు మరి మీ ఎంపీలు ఎక్కడ మీరెందుకు మాట్లాడరుని విమర్శ చేశాడు తెలంగాణ పైన మీకు ప్రేమ లేదన్నారు రైతులు కష్టపడుతుంటే మీరుఆనందపడుతున్నారు. సాగుకు అనుగుణంగా యూరియా ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని. కేంద్ర వైఖరీ కారణం గానే యూరియా కొరత ఏర్పడిందన్నారు ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినాయక చవితి పండగ శాంతియుతంగా జరుపుకోవాలని

**ఎస్సై వెంకటేష్**




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 21:** వినాయక చవితి పండగ ఎలాంటి గొడవలకు తావివ్వకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై వెంకటేష్ వినాయక చవితి విగ్రహం నిర్వాహకులకు గురువారం రోజున పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన వారికి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల నుండి వచ్చిన విగ్రహ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 21:** భూ సమస్యలు పరిష్కారానికి సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రత్యేక చోరువా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం జాఫరా?న్పేట్ ఎద్దులాపూర్ గ్రామాల్లో ఆయన గురువారం రోజున విస్తృతంగాపర్యటించారు పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు అంగన్వాడి కేంద్రాలనుపరిశీలిం చారు హాజరు శాతాలను పరిశీలించారు విద్యార్థులకు పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నారని పరిశీలించారు విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని సూచించారు కూనారం ఎద్దులాపూర్ గ్రామాల నుండి మిస్సింగ్ సర్వే నెంబర్ల పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్ రావు డిప్యూటీ తహసిల్దార్ శంకర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ హాలీ సర్వేర్ రాజు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ తేదీలు ఖరారు




**చొప్పదండి, ఆగస్టు 21(ప్రజా జ్యోతి)::** చొప్పదండి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల తేదీలను నిర్ణయించినట్లు కార్యదర్శి కృష్ణ, అధ్యక్షుడు ఎంఈఓ మోహన్ తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగంలో బాల బాలికలకు కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2, 3, 6 తేదీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల ఎస్ జి ఎఫ్ అధ్యక్షుడు, ఎంఈఓ మోహన్ ను సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రాజగోపాలచారి, చంద్రశేఖర్, రాజకుమార్ ,బాలసాని రాజకుమార్ ,స్నేహలత, స్వప్న, సుమన్, సఫియా తదితరులు పాల్గొన్నారు.